


- ✔ ప్రతి 90$^{0}$ మలుపు దగ్గర తప్పనిసరిగా 1/2 మీటర్ రింగ్ బిగించాలి.
  ఎందుకనగా:-
  1. అంతర్గత సమస్యలు రావచ్చు.



- ✔ ప్రతి పోల్ యొక్క వెనుక వైపు రింగ్ బిగించాలి.
  ఎందుకనగా:-
  1. మెసెంజర్ వైర్ సహాయంతో ఫైబర్ని పుల్ చేయాలి.
  2. కంపెనీ ఆంక్షల ప్రకారం ఫైబర్ హుక్ బిగించాలి.
  3. దాని ద్వారా లేయింగ్ చేసిన ఫైబర్, కంపెనీది అని తెలుస్తుంది.
  4. కేబుల్కి ఎటువంటి నష్టం కలుగదు.



- ✔ లేయింగ్ చేయవలసి వస్తే ఫైబర్ని చెట్టు కొమ్మ పైనుంచి లేయింగ్ చేయాలి.
  ఎందుకనగా:-
  1. కొమ్మ విరిగినయడల కేబుల్ తెగిపోయె ప్రమాదం ఉంది.
  2. దాని వల్ల కస్టమర్కి మరియు కంపెనికి నష్టం కలుగవచ్చు.



Skyway Networks

# ఫీల్డ్లో ఉన్నప్పుడు

- ✔ లేయింగ్ మొదలుపెట్టె ముందు సేఫ్టీ చెక్ చేసుకోవాలి
- ✔ సంబంధిత వ్యక్తి చూపించిన విధంగా లేయింగ్ చేయాలి
- ✔ లేయింగ్ చేసినప్పుడు పోల్కి తప్పనిసరిగా హుక్ వేయాలి
- ✔ ప్రతీ 5వ నంబర్ పోల్కి 20 మీటర్ల లూప్ తప్పనిసరిగా ఉంచాలి
- ✔ ప్రతీ 90$^{0}$ మలుపు వద్ద లూప్ లేదా రింగ్ ఖచ్చితంగా ఇన్స్టాల్ చేయాలి
- ✔ హుక్ సాధ్యమైనంత వరకు పోల్కి వెనుకవైపు ఉండేలా చూసుకోవాలి
- ✔ లేయింగ్ చేసేటప్పుడు నిచ్చెన ఎత్తుకు మించి కేబుల్ని కట్టడానికి ప్రయత్నించరాదు

# ఆటో డ్రైవర్ భాధ్యతలు

- ✔ ఆటోకి సంభందించిన డాక్యుమెంట్స్ తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి
- ✔ నిచ్చెన ఏటవాలుగా కట్టాలి
- ✔ ఆటో వేగం 40కిమీ మించి వెళ్ళరాదు
- ✔ టీమ్ అంతా లోపలే కూర్చోవాలి, నిలుచుని కాని లేదా ఆటో అంచున ప్రయాణించరాదు

# పనికి ఉపక్రమించే ముందు అప్పాయింటైన జోన ఆఫీస్ వద్ద సహాయకుడి బాధ్యతలు

- ✔ టూల్ కిట్‌లో అవసరమైన పరికరాలన్నీ ఉన్నాయో లేదో చూసుకోవాలి
  - హార్డ్ హాట్
  - షాక్ ప్రూఫ్ జాకెట్
  - టెస్టర్
  - సేఫ్టీ బెల్ట్
  - కటింగ్ ప్లేయర్
  - లాడర్




- ✔ జోన్ ఆఫీస్‌లో సంబంధిత వ్యక్తి దగ్గర చేయవలసిన పనిని తెలుసుకోవాలి

- ✔ సంబంధిత వ్యక్తి నుండి  ఏ లొకేషన్‌లో లేయింగ్ వేయాలో రిపోర్ట్ తీసుకుని వెళ్ళాలి

- ✔ స్టోర్స్ నుండి మెటీరియల్ పొంది సంబంధిత వ్యక్తి నుండి సిగ్నెచర్ తీసుకోవాలి

- ✔ లేయింగ్ చేసేటప్పుడు కేబుల్‌ని బిగుతుగా కట్టాలి. వదులుగా అస్సలు కట్టకూడదు.
  ఎందుకనగా:-
  1. రోడ్డు మీద వెళ్ళే వారికి కేబుల్ వల్ల ప్రమాదం కలగవచ్చు.
  2. లాకింగ్ చేసే సమయంలో సీనయర్స్ సలహా పాటించడం ద్వారా సాగింగ్ నివారించవచ్చు.



- ✔ హైటెన్షన్ వైర్ దగ్గర OFC కేబుల్‌ని లేయింగ్ కాని లేదా కట్టడం కాని చేయరాదు.
  ఎందుకనగా:-
  1. కరెంట్ ఫ్రీక్వెన్సి కేబుల్‌ని ఆకర్షించవచ్చు.
  2. దాని వల్ల ప్రమాదాలు జరుగవచ్చు.
  3. ప్రాణాపాయం జరుగవచ్చు.



- ✔ లేయింగ్ చేసే సమయంలో కేబుల్‌కి ముడులు లేకుండా జాగ్రత్తపడాలి.

- ✔ లేయింగ్ చేసే సమయంలో మెలి పడిన కేబుల్‌ని లాగరాదు మరియు వాటిని సరచేసి అమర్చాలి.
  ఎందుకనగా:-
  1. ఇంటర్నల్ స్లీవ్స్ విడిపోయే ప్రమాదం ఉంది.
  2. అంతర్గత సమస్యలు రావచ్చు.




# లేయింగ్ వేసే సమయంలో జాగ్రత్త చర్యలు

- ✔ హార్డ్ హాట్ తప్పనిసరిగా ధరించాలి
- ✔ నిచ్చెన పై పని చేసేటప్పుడు, హెల్పర్ నిచ్చెనను పట్టుకుని ఉండాలి
- ✔ పని సమయంలో పాటలు వినడం లేదా పర్సనల్ కాల్స్ అటెండ్ చేయరాదు
- ✔ పోల్ ఎక్కేముందు టెస్టర్‌తో చెక్ చేసి ఆ తరువాత ఎక్కాలి
- ✔ నిచ్చెనపై పని చేసేటప్పుడు టూల్స్ కింద పడిపోకుండా జాగ్రత్త పడాలి
- ✔ లేయింగ్ చేసేటప్పుడు రోడ్ క్రాసింగ్ దగ్గర టీమ్‌తో అవగాహన ఉండాలి లేదా ట్రాఫిక్‌ని అనుసరించి జాగ్రత్తగా లేయింగ్ చేయాలి
- ✔ హైటెన్స్ వైర్ లేదా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర లేయింగ్ చేయరాదు
- ✔ కస్టమర్ ఆవరణలో వారి అనుమతి లేకుండా పని చేయరాదు
- ✔ పోల్ మీద పని చేసేటప్పుడు టూల్స్ కింద పడకుండా జాగ్రత్త వహించాలి
- ✔ మెసెంజర్ వైర్ కట్ చేసేటప్పుడు కంటికి దూరంగా ఉండాలి


# ఆఫీస్ నుండి తిరిగి వెళ్ళే ముందు

- ✔ తిరిగి వెళ్లేటప్పుడు మిగిలిన మెటీరియల్ సంబంధిత వ్యక్తికి అందచేసి, రిటర్న్ సిగ్నేచర్ తీసుకోవాలి
- ✔ ఆ రోజు చేసిన పనికి రిపోర్ట్ మీద FTL గాని లేదా (AM-OPS) అసిస్టెంట్ మేనేజర్ ఆపరేషన్స్ దగ్గర సిగ్నేచర్ తీసుకోవాలి
- ✔ లీవింగ్ టైమ్‌లో రిజిష్టర్‌లో సంతకం చేయాలి



## నియమ నిభందనలు

- ✔ ప్రతి 5వ నంబరు పోల్‌కి 30 మీటర్ల OFC కేబుల్‌ని లూప్ చేయాలి. (30మీటర్లు = పోల్ టు పోల్ యొక్క దూరం)
  ఎందుకనగా:-
  1. కంపెనీ ఆంక్షల ప్రకారం 30 మీటర్ల లూప్ తప్పనిసరి.



# జాగ్రత్త చర్యలు

- పని చేసేటప్పుడు తప్పనిసరిగా హాండ్ గ్లౌస్ ధరించాలి.
- టెక్నీషియన్ ధరించిన షూస్ తప్పనిసరిగా షాక్ ప్రూఫ్ అయ్యి ఉండాలి.
- షాక్ ప్రూఫ్ జర్కిన్ వేసుకోవాలి.
- సేఫ్టీ బెల్ట్ పెట్టుకోవాలి.
- పవర్ లైన్ పైనుంచి కాని దగ్గరగా కాని ఇన్స్టాల్ చేయరాదు.
- చెట్లు మీదకి ఎక్కే ముందు తేనెటీగలు, చీమలు లేకుండా జాగ్రత్త పడాలి.
- రోడ్ క్రాసింగ్ దగ్గర నిచ్చెనను ఏటవాలుగా పట్టుకోవాలి.



**పైన చెప్పిన నియమాలన్ని తూచా తప్పకుండా పాటించాలి.**

**ఈ నియమాలన్నీ మీకు మరియు కంపెనీకి ఎటువంటి నష్టం కలుగకూడదని విధించినవి.**

# ఫైబర్ పుల్లింగ్ టీమ్



ఎప్పుడూ ఫార్మల్స్ లేదా నిర్దేశించిన దుస్తులతో పాటు బెల్టు, శుభ్రమైన బూట్లు ధరించాలి

ఉదయం 9.30 ని లకు ఖచ్చితంగా నిర్ధేశించిన జోన్‌కి చేరుకోవాలి





అప్పాయింట్టైన జోన్ ఆఫీస్ రిజిస్టర్‌లో సంతకం చేయాలి